తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

గురువారం
18 జూలై 2024

పేజీలు : 08

Follow :




## మత సమరస్యానికి ప్రతీక మొహరం పండగ

### వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి బ్యూరో జూలై 17 (జనంసాక్షి)**

హిందూ ముస్లిం కలిసి నిర్వహించుకునే మొహరం పండుగ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మొహర్రం పండుగను పురస్కరించుకొని మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య గారు పీర్లగుట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు చేశారు గుట్టపై ఉన్న పీర్లకు ఆయన దట్టి సమర్పించి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# బహుజన వీరుడు పండుగ సాయన్న


- హన్వాడ మండల కేంద్రంలో పండుగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ
- పేదల ఆశాజ్యోతి అలుపెరుగని పోరాటయోధుడు పండుగ సాయన్న
- మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

నిరుపేదల పక్షాన అలుపెరుగని పోరాటం చేసిన పేదల ఆశాజ్యోతి, అట్టడుగు వర్గాల ఆత్మ బంధువు, పాలమూరు ముద్దుబిడ్డ పండుగ సాయన్న అని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. బుధవారం హన్వాడ మండల కేంద్రంలో బహుజన వీరుడు పండుగా సాయన్న విగ్రహాన్ని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ లు స్థానిక ముదిరాజ్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ఎమ్మెల్ శ్రీనివాస్ రెడ్డి వాకిటి శ్రీహరి ముదిరాజ్‌లు మాట్లాడుతూ పేదల అభివృద్ధి ఆకలి తీర్చేందుకు కృషిచేసిన మహానీయుడు, బహుజన వీరుడు పండుగ సాయన్న అన్నారు. ఆ కాలం నుండే పాలమూరు పోరాటాలకు నిలమని అందుకు పండుగ సాయన్న ఉదాహరణ అన్నారు. పండుగ సాయన్న ఆశయ సాధన కోసం కృషి చేయాలని వారు సూచించారు . ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, నీలం మధు, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మాజీ మంత్రి పి. చంద్రశేఖర్, ఎన్‌పి వెంకటేష్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, సత్తూరు చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బెక్కం జనార్ధన్, మారే పల్లి సురేందర్ రెడ్డి, బుద్దారం సుధాకర్ రెడ్డి, పెద్ద విజయ్ కుమార్, లక్ష్మణ్ యాదవ్, మహేందర్, కృష్ణయ్య పండుగ సాయన్న విగ్రహావిష్కరణ కమిటీ అధ్య క్షుడు పల్లెమూరి యాదయ్య పాల్గొన్నారు.

# ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు



**చేర్యాల జూలై 17 (జనంసాక్షి) :**

హిందువుల తొలి పండుగ పిలువబడే తొలి ఏకాదశి వేడుకలు మండలంలో భక్తులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు సమీప ఆలయాలకు తెల్లవారుజామున నుండే చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. హాజరైన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. దీంతో ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. పలువురు భక్తులు ఉపవాస దీక్ష చేపట్టారు. ఏకాదశిని పురస్కరించుకొని ఆలయాలలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఇండ్లల్లో పిండివంటలు చేసుకొని కుటుంబ సభ్యులంతా కలిసి ఆరగించారు. ఈ సందర్భంగా ఆలయాల అర్చకులు పండుగ విశిష్టతను భక్తులకు వివరిస్తూ హిందువుల తొలి పండుగ తొలి ఏకాదశి. ఈపర్వదినంతోనే మన పండగలు మొదలవుతూ వరసగా వినాయక చవితి, దసరా, దీపావళి, సంక్రాంతి పండగలు వస్తాయన్నారు.




## రైతులు సంబరాలు చేసుకునేందుకు వ్యవసాయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

రైతు రుణమాఫీలో భాగంగా ఈనెల 18న గురువారం రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ పొందిన రైతులతో రైతు వేదికలలో సంబరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆమె వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ విషయమై బుధవారం ఆమె జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, వ్యవసాయ శాఖ ఈఏడిలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల రూపాయల లోపు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ ప్రకటించిందని, ఇందులో భాగంగా గురువారం లక్ష రూపాయల లోపు రుణాలున్న రైతుల రుణమాఫీ చేయడం జరుగుతున్నదని, అందుకు సంబంధించి రైతుల వివరాలన్నీ వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్లకు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు రుణమాఫీ పొందిన రైతులు గురువారం సాయంత్రం 4 గంటల వరకు సంబంధిత రైతు వేదికల వద్దకు చేరుకుంటారని, సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రుణమాఫీ పొందిన రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేరుగా మాట్లాడనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మండలంలోని ఒక రైతు వేదిక చొప్పున 16 మండలం లోని 16 రైతు వేదికల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఎల్‌డిఎం భాస్కర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, మండలాల వ్యవసాయ అధికారులు హాజరయ్యారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల జాతరకు ముస్తాబైన ఆలయం



**కొడిపల్లి జూలై 17 (జనంసాక్షి )**

మెదక్ జిల్లా కొడిపల్లిలో ఈనెల 18 గురువారం రోజు నుండి ప్రారంభం కాబోతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరకు రంగురంగుల దీపక్రాంతులతో ముస్తాబైన ఆలయం, మొదటిరోజు 18 గురువారం రోజున మైలలు తీయడం జరుగుతుంది. 22 సోమవారం రోజున గంగకు పోవుట, ఒగ్గు కథ, 23 మంగళవారం రోజున ఎల్లమ్మ లగ్నం, గజ స్థంభం పూజ, బోనాలు తీయుట, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం,రాత్రి ఒగ్గు కళాకారులు ఒగ్గు శేఖర్ పూజారి బృందం ఐనోల్‌చే ఒగ్గు కథ జరగనుంది. ఇట్టి జాతర ఉత్సవాలను తిలకించి,గ్రామ ప్రజలు భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని గౌడ సంఘం అధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్, సభ్యులు చంద్రం దుర్గా గౌడ్, పెంట గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, పుండరీకం గౌడ్, పెద్ద యాద గౌడ్, రమేష్ గౌడ్, మనోహర్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, చిన్న యాదగౌడ్, కృష్ణ గౌడ్, లింగం గౌడ్, చంద్రం వెంకటేష్ గౌడ్, అమ్మవారి జాతర మహోత్సవాన్ని కనులారా వీక్షించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని భక్తులను గ్రామస్తులను ఆహ్వానించారు.



## ఎస్ఐని సన్మానించిన కాంగ్రెస్ నేతలు

**నాగలిగిద్ద, జులై 17(జనంసాక్షి)**

నాగలిగిద్ద ఎస్ఐగా నూతన బాధ్యతలు చేపట్టిన సాయిలును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాణిక్‌రావు శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతలు కాపాడుతూ చట్టాల పైన ప్రజలకు అవగాహన సదస్సు కలిపించాలని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. అనంతరం ఎస్ఐ బి.సాయిలు మాట్లాడుతూ ఎప్పుడూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎలాంటి ఇబ్బందులూ ఉన్న వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసియస్ చైర్మన్ శ్రీకాంత్,మాజీ జడ్పీటీసీ రూపీ సింగ్,మాజీ సర్పంచ్ గుండెరావు, మాజీ ఎంపీటీసీ పండరి నాథ్,సంజీవ్ పటేల్,మాజీ సర్పంచ్ విట్టల్ రావు,మాజీ సర్పంచ్ శాంతయ్య స్వామి, మాజీ సర్పంచ్ అనిల్, ఓంకార్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, సోపాన్ రావు, మనోహర్ పటేల్, నారాయణ,బస్వారాజ్ పటేల్, రవీందర్ కతే, విట్టల్ రావు, విజయ్ కుమార్, స్వామి, నాగల్‌గిద్ద మండల సోషల్ మీడియా, స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు ఉన్నారు.



## వర్షాకాలంలో అవస్థలు

### మురికి కాలువలు లేక తంటాలు

### వర్షాకాలం వస్తే జంకుతున్న కాలనీ వాసులు

### వర్షం పడితే చాలు అంతా బురదమయం

**కంగ్టి, జులై 17 (జనం సాక్షి)**

కంగ్టి గ్రామం లో హెచ్పి పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న కాలనీలో ఎదురుగా ఉన్న కాలనీవాసులకు వరదలు వచ్చినప్పుడు బురద కాలువ దాటలేక అవస్థలు పడుతున్నారు. తమ ఇంటికి వెళ్లాలంటే మధ్యలో ఉన్న మోరి బురదతో నిండి ఉండడం వల్ల దాటలేకపోతున్నామని పలువురు కాలనీ వాసులు పేర్కొన్నారు. అక్కడ మురికి కాలువలు నిర్మించాలని ఇదివరకే అధికారులకు మొరపెట్టుకున్న ఇప్పటివరకు ఎవరు స్పందించలేదని తమ పిల్లలు స్కూలుకు వెళ్లడానికైనా రోడ్డు నుంచి ఇంటికి వస్తున్న సమయంలో కూడా బురదలో పడి గాయాలు పాలు కావడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వర్షాకాలం ఉండడంతో బురదకుంట నీళ్లు అధికంగా రావడం వల్ల ఇంటి నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిసి రోడ్డుతో మురికికాలువలను నిర్మించాలని కోరారు.



## సత్య సాయి సేవా సమితి అధ్వర్యంలో నగర సంకీర్తన

**వనపర్తి టౌన్, జులై17 (జనంసాక్షి):**

శ్రీ సత్య సాయి సేవా సమితి వనపర్తి శాఖ అధ్వర్యంలో గురువారం వేకువఝామున ఓంకారం ,సుప్రభాతం, నగర సంకీర్తన చేశారు. పట్టణ ప్రధాన వీధుల గుండా సమితి సభ్యులు సత్య సాయి స్వామి వారిని స్తుతిస్తూ భజనలు చేస్తూ పుర ప్రజల్లో ఆధ్యాత్మికా భావాన్ని కలిగించారు .స్వామి వారికి అభిషేకం చేసిన అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ చేశారు.

# ఆలయ ఏఈఓ గంగా శ్రీనివాస్‌ను సస్పెండ్ చేయాలి

- బాసరలో సస్పెండ్ ఐనా తీరు మారలే
- మల్లన్న ఆలయ కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లు
- తోటి ఉద్యోగులపై దాడులకు పాల్పడుతున్న వైనం
- సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి



**కొమురవెల్లి జులై 17 (జనం సాక్షి)**

మల్లన్న ఆలయ ఏఈవో గంగా శ్రీనివాస్ ను సస్పెండ్ చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ ఆలయంలో ఏఈవోగా విధులు నిర్వహిస్తున్న గంగా శ్రీనివాస్ గతంలో బాసర ఆలయంలో డబ్బులు వాడుకొని అవినీతి కి పాల్పడితే దేవాదాయ శాఖ అధికారులు సస్పెండ్ చేశారని తెలిపారు. పైరవీలు చేసి తిరిగి ఉద్యోగంలో చేరి కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వచ్చాడని ఇక్కడ కూడా ఆలయ కాంట్రాక్టర్ల ను బెదిరిస్తూ కమిషన్లు వసూలు చేస్తున్నాడన్నారు. ఇటీవల సెలవు పెట్టకుండా విహారయాత్రలకు ఇతర రాష్ట్రాలకు వెళ్లి వచ్చిన అనంతరం హాజరు పుస్తకంలో విధులు నిర్వహించినట్టు సంతకాలు చేశాడని తెలిపారు. సాక్షాత్తు ఆలయ ఈవో బాలాజీ ముందే తోటి ఉద్యోగి పై భౌతిక దాడికి పాల్పడ్డాడని, మల్లన్న జాతర సమయంలో వి వి ఐ పీ పాసులను అమ్ముకొని పట్టుబడ్డాడని తెలిపారు. అతనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. మంగళవారం జరిగిన హుండీ లెక్కింపులో వచ్చిన బంగారు గొలుసు మాయమై చెత్త బుట్టలో దొరికిన సంఘటనలో ఏ ఈ ఓ గంగ శ్రీనివాస్ పాత్ర ఉందంటూ ఆరోపించారు. ఆయన టేబుల్ దగ్గర ఉన్న సమయంలోనే ఈ ఘటన చోటు చేసుకుందని పోలీసులు ఆయనను విచారించాలని డిమాండ్ చేశారు.ఆలయంలో గంగా శ్రీనివాస్ ఇన్ని తప్పులు చేస్తు అవినీతికి పాల్పడుతున్న ఈవో బాలాజీ అతనిపై చర్యలు చేపట్టకుండా సహకరిస్తున్నాడని మండిపడ్డారు. ఇతనిపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కి ఆ శాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు.వెంటనే ఇతనిపై విచారణ చేపట్టి శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తేలు ఇస్తారి, తాడూరి మల్లేశం, పుల్లంపల్లి సాయిలు, బక్కెల్లి బాలకిషన్, నాయకులు సార్ల యాదయ్య, కర్రోళ్ల ఎల్లయ్య,ఎండి గోరెమియ, శ్రవణాచారి, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు

## ఎల్ఓసి అందచేసిన కాంగ్రెస్ నాయకులు

**గద్వాల నడిగడ్డ, జులై 17 (జనం సాక్షి)**

సంపత్ కుమార్ ఆదేశాల మేరకు శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారము వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామానికి చెందిన వనజ బ్రెయిన్ స్ట్రోక్ తో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుందన ఆమె తండ్రి మాల తిక్కయ్యకు కాంగ్రెస్ ఎల్ఓసిని నాయకులు అందజేశారు. విషయాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సీఎంతో మాట్లాడి ఎల్ఓసి ఇప్పించడం జరిగిందని,ఎల్ వో సి ఇప్పించినందుకు సంపత్ కుమార్‌కి వనజ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు రామాపురం



జగన్ గౌడ్, కిసాన్ జిల్లా అధ్యక్షుడు ఎనుముల నాగరాజ్, ఇటిక్యాల మండల అధ్యక్షుడు రుక్మానందరెడ్డి, పచ్చర్ల కుమార్, రామపురం గ్రామస్తులు నాగరాజు, రవి, రంగన్న, మునిస్వామి, ఆంజనేయులు, హెచ్. పెద్ద ఏసు, రంగన్న, బొంకూర్ రాధమ్మ, మద్దిలేటి, రాముడు, రాంబాబు, నారాయణ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో జూనియర్‌లను చితకబాదిన సీనియర్లు

**తూప్రాన్ జులై 17 (జనం సాక్షి):**

తూప్రాన్ పరిధిలోని టోల్గేట్ వద్ద గల తెలంగాణ బాలుర రెసిడెన్సి గురుకుల పాఠశాలలో సీనియర్ జూనియర్ మధ్య జరిగిన స్వల్ప ఘర్షణ సీనియర్లు జూనియర్లు ను రాత్రి రూమ్‌లో బంధించి దాడి చేయడంతో ముగ్గురు విద్యార్థులకు గాయాలయ్యాయి సంఘటన సంప్రదించిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం సాయంత్రం పాఠశాలలో జూనియర్లు. సీనియర్ విద్యార్థులకు స్వల్ప వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో సీనియర్ జూనియర్ల మధ్య గొడవ తారస్థాయికి ఇచ్చి చేరుకొని కొట్టుకునేంతవరకు వెళ్ళింది అప్పటివరకు సద్దుమణిగిన వివాదం. అర్ధరాత్రి దాటిన తర్వాత జూనియర్లందరిని సీనియర్లు గదిలో బంధించి చేతికి దొరికిన ఇనుప పెట్టెలు. బకెట్లతో. విచక్షణ రహితంగా దాడి చేయడంతో ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలు అయ్యాయి. పాలట గ్రామానికి రాకేష్ అనే విద్యార్థికి తీవ్రంగా రక్తస్రావం కావడం ఆస్పత్రికి తరలించారు. ప్రణీత్ సాయి మరో వ్యక్తికి స్వల్ప గాయాలు కావడంతో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించారు పండుగ రోజు కావడంతో పిల్లలను చూడటానికి వచ్చిన తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ చదువుకోమని పంపితే ఇలా ప్రాణాలు పోయేలా కొట్టుకోవడం



ఏంటని స్కూల్ సిబ్బందిని. సీనియర్లను ప్రశ్నించారు. ఈ ఘటనపై విచారణ జరిపి జూనియర్లను చితకబాదిన సీనియర్ విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు పాఠశాల గేటు వద్ద ధర్నాకు దిగారు విషయం తెలుసుకున్న పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ విద్యార్థులను నచ్చజెప్పి సముదాయించారు మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ విద్యార్థులతో సమావేశం నిర్వహించి పరిస్థితిని శాంతింపజేశారు మళ్లీ ఇలాంటి ఘర్షణలు చెలరేగితే విద్యార్థులపై కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు ఎలాంటి గొడవలు వచ్చిన వార్డెన్ను గాని ప్రిన్సిపాల్ గాని సహ ఉపాధ్యాయులకు గాని వెంటనే సమాచారం ఇవ్వాలని వాళ్ళు పరిష్కరించడానికి కృషి చేస్తారని ఆయన సూచించారు. మళ్లీ ఘర్షణకు దిగితే వారిని పాఠశాల నుండి నుండి బయటకు పంపించి వేస్తామని హెచ్చరించారు.



## గాయపడిన భవన నిర్మాణ కార్మికుడు కృష్ణను ప్రభుత్వం ఆదుకోవాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

దామరగిద్ద మండల కేంద్రంలో భవన నిర్మాణ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన మద్దెల్ మేడ్ గ్రామానికి చెందిన మేస్త్రి కృష్ణకు మెరుగైన వైద్యం అందించి తెలంగాణ భవన నిర్మాణ సంక్షేమ మండల ద్వారా ఆదుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సునంద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కృష్ణను పరామర్శించి ఆయన మాట్లాడారు. పనిచేస్తున్న సమయంలోనే పట్టు జారి కిందపడిన కృష్ణకు కుడికాలు తొడబాగంలో నీ ఎముక విరిగిందన్నారు. తెలంగాణ భవననిర్మాణ కార్మిక సంక్షేమ నుండి అందించే గుర్తింపు కార్డుతో సంబంధం లేకుండానే ఆదుకోవాలని కోరారు. పరామర్శించిన వారిలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు తిమ్మప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరిలు ఉన్నారు.



## తిరుమల మెట్ల పూజలో పాల్గొన్న పేట మహిళలు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

తొలి ఏకదశి పర్వదినం సందర్భంగా పట్టణానికి చెందిన15మంది మహిళలు తిరుమలో కాలినడకదారి వెళ్లి మెట్లకు పసుపు కుంకుమను అంటిస్తూ స్వామి వారి దర్శనానికి బయలు దేరారు. స్వామి వారి దర్శనం అనంతరం 15రోజుల పాటు స్వామివారి సన్నిధిలో ఉచితసేవాకార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ పద్మ ప్రేమలత ఇందిర మంజుల సరిత శారద స్వర్ణలత హరిత తదితరులు ఉన్నారు.

# పెత్తందారు వ్యవస్థను రూపు మార్చిన ధైర్యశాలి

**పేద ప్రజల దైవం పండుగ సాయన్న**

**బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్**



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ఆధిపత్య వర్గాలపై యుద్ధం చేసి ఆకలితో అలమటించే పేద ప్రజల ఆకలి తీర్చేందుకు కృషిచేసిన పోరాట వీరుడు పండుగ సాయన్న అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ సాగర్ అన్నారు. బుధవారం పండుగ సాయన్న జన్మదినం సందర్భంగా పద్మావతి కాలనీలోని గ్రీన్ బెల్ట్ లో గల పండుగ సాయన్న విగ్రహానికి బీసీ నాయకులకు తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పట్లో పేద ప్రజల శ్రమదోపిడికి పాల్పడి పెత్తందారులు గోదాములలో దాచుకున్న ధాన్యాన్ని పేదల ఆకలి తీర్చేందుకు గోదాములను పలగొట్టి ధాన్యం బస్తాలను బయటికి తెచ్చి పేదలకు పంచిపెట్టి, పెత్తందారు వ్యవస్థను రూపుమార్చిన ధైర్యశీలి పండుగ సాయన్న అన్నారు. పండుగ సాయన్న ఒక ముదిరాజుల కోసమే కాకుండా పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాడిన తెలంగాణ రాబిన్ హుడ్, పాలమూరు ముదిరాజ్ ముద్దుబిడ్డ పండుగ సాయన్న జన్మదిన వేడుకలు జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని , పేద ప్రజల కోసం పెత్తందారులతో పోరాడి పేదలను ప్రతి ఒక్కరిని దగ్గరకు తీసుకొని వారికి సహాయం చేసే గుణవంతుడని ఆయన కొనియాడారు. ఆ సమయంలోనే ప్రతి ఆదివారం మంగళవారం మైసమ్మ గుడి దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ వచ్చిన ప్రతి ఒక్కరికి కడుపునిండా అన్నం పెట్టి అన్నదాతగా పండుగ సాయన్న అప్పుడే పేరు గడించాడన్నారు . పండుగ సాయన్న చరిత్రను, ఆయన ధైర్యసాహసాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకుడు ఆశన్న ముదిరాజ్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కో-కన్వీనర్ సవారి సత్యం, కుల సంఘ నాయకులు యాంకి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులను సన్మానించిన ఎస్సి బాలు సంఘం సభ్యులు

- **న్యాయవాద వృత్తి పవిత్రమైనది**
- **సీనియర్ న్యాయవాది నాగు రావు**



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

సమాజంలో జరిగే అన్యాయన్ని ఎదురించి నీతి నిజాయితీతో న్యాయం కొరకు నిరంతరం కృషిచేసే న్యాయవాదవృత్తి ఎంతో పవిత్రమైనదని సీనియర్ న్యాయవాది, ఎస్సి బాలు అభిమాన సంఘం సంరక్షకులు నాగురావ్ నామజీ అన్నారు. బుధవారం అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా బాలు అభిమానసంఘం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి నేతృత్వంలో సీనియర్ న్యాయ వాది నాగురావ్ నామజీ తోపాటు ఆయన తనయుడు న్యాయవాది ప్రవీణ్ కుమార్ నామజీని వారి స్వగృహంలో శాలువా జ్ఞాపికలతో సత్కారించి మిఠాయిలను పంపిణి చేశారు. ఈసందర్భంగా బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాయకుడు మహిపాల్ రెడ్డి మాట్లాడుతు బాలు కళాకారులకు వెన్నంటి నిలిచి తనవంతుగా చేయూత నందిస్తున్న గొప్ప న్యాయవాది, నాయకుడని అంతర్జాతీయ న్యాయ దినోత్సవం రోజు ఆయనను సన్మానించడం గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వసంత్ కుమార్, సంగ నర్సింహులు, రామ కృష్ణ, కళ్యాణి, యంవి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు వీరుడు పండుగ సాయన్న



**ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్**

**వనపర్తి, జూలై17 (జనంసాక్షి):**

బహుజనుల గుండె చప్పుడు పండుగ సాయన్న పాలమూరు వీరుడని ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ కొనియాడారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో బహుజన పోరాటయోధుడు పేద ప్రజల గుండెచప్పుడు పండుగ సాయన్న 133వ జయంతి టీజేపీసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూ రోజు గిరిరాజాచారి,వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, ఎస్సీ ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు, తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్ననాయుడు, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల బండలయ్య, సమాజ్వాది పార్టీ జిల్లా అధ్యక్షుడు జానపేట రాములు, మైనార్టీ సంఘం జిల్లా నాయకుడు బలీమియా, జానపద కళాకారుల సంఘం జిల్లా నాయకుడు మల్లెపునరసింహ, గౌడ సంఘం జిల్లా నాయకుడు నిదర్శన్ గౌడ్, గంగపుత్ర సేవా సంఘం జిల్లా నాయకుడు ఉండే కోటి శివ, సగర సంగం జిల్లా నాయకుడు సత్యం సాగర్, వివిధసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# యానగుందెకు ప్రత్యేక బస్సులు నడపాలి



**ట్రస్ట్ సభ్యులు**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

ఆషాడ శుద్ధ గురుపౌర్ణిమ శ్రీ వీరాధర్మజ మాణికేశ్వరి మాత 91వ జన్మదిన సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆదివారం యానగుంది సూర్య నంది క్షేత్రానికి ప్రత్యేక బస్సులను నడపాలని సూర్య నంది క్షేత్రం కార్యదర్శి శివయ్య స్వామి డిపో మేనేజర్ సుధను కోరారు. ఈ సందర్భంగా నారాయణపేట ఆశ్రమ ట్రస్ట్ సభ్యులు వాల్వేకర్ నికేతన, దశరథ,దూస సీతారాములు నారాయణపేట బస్సు డిపో మేనేజర్ కు వినతి పత్రాన్ని అందించారు అదేవిధంగా నారాయణపేట ఆశ్రమంలో అమ్మవారి పూజా కార్యక్రమాలు, డోలారోహణ కార్యక్రమం జరుగుతుందనీ భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు

# పని వేళలో వీడ్కోలు సమావేశం వద్దు అనడం ఎంతవరకు సమంజసం

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

పాఠశాల పని వేళలో ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశాలు నిర్వహించారని మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం ఎంతవరకు సమంజసం అని పిఆర్టీ యు నారాయణ పేట జిల్లా అధ్యక్షులు పి. నర్సింహ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. జనార్దన్ రెడ్డి ఒక ప్రకటనలో ప్రశ్నించారు.మేడ్చల్ మల్కాజు గిరి జిల్లా విద్యాశాఖ అధికారి ఆ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు పాఠశాల పని వేళలో ఉపాధ్యాయ వీడ్కోలు సమావేశం నిర్వహించడం సరి కాదు అని ఇచ్చిన ఉత్తర్వులు ఇవ్వడం హాస్యాస్పద్దం అని వారు అన్నారు. ఉపాధ్యాయులకు, విద్యార్థుల మధ్యలో ఉండే అనుబంధం, నాయకత్వం లక్షణాలు, భావ వ్యక్తికరణ నైపుణ్యాలు అభివృద్ధికి ఈ కార్యక్రమంలు ఉపయోగపడే అవకాశం ఉన్నదనీ అన్నారు. ఈ అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య అనురాగ అనుబంధాలను దూరం చేసే విధంగా ఉన్నాయని అన్నారు.జిల్లా విద్యాధికారి అలాంటి ఆర్డర్స్ వెంటనే వెనుకకు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.

# 20న బిజెపి పేట జిల్లా కార్యవర్గ సమావేశం

**పాల్గొననున్న ఎంపి డి కే.అరుణ**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా బిజెపి కార్యవర్గ సమావేశం ఈ నెల20 న ఉదయము 10:30 గంటలకు స్థానిక శాసనపల్లి రోడ్డులోని లక్ష్మీ బాంకెట్ హాల్ (స్విమ్మింగ్ పూల్ )దగ్గర జిల్లా బిజెపి అధ్యక్షుడు పి.శ్రీనివాసులు అధ్యక్షతన జరుగుతుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జి.రఘువీర్ యాదవ్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ ,నిజామాబాద్ మాజీ శాసనసభ్యులు వెండేల లక్ష్మీనారాయణ, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు నాగు రావు నామాజీ, కే.రతంగ్ పాండురెడ్డి,కొండయ్య హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని మండల పురపాలక సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా పదాధికారులు కార్యవర్గ సభ్యులు జిల్లా అధికార ప్రతినిధులు రాష్ట్రస్థాయి నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు ఆపై స్థాయి నాయకులు పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# శివ పంచాక్షరి మంత్రం సర్వ శ్రేయస్కరం



- **మహాత్మా బసవేశ్వరుడు మానవతా వాది**
- **మహా సహస్ర అవధాని పద్మశ్రీ గరికపాటి నరసింహారావు**

**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 17(జనంసాక్షి)**

ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి మంత్రం సర్వ శ్రేష్ఠమని మహా సహస్ర అవధాని పద్మశ్రీ గరికపాటి నరసింహారావు వ్యాఖ్యానించారు. సదాశివపేటలో శివ పంచాక్షరి కోటి జప యజ్ఞము మరియు సామూహిక ఇష్టే లింగార్చన మహోత్సవంలో భాగంగా నాల్గవ రోజు ఉదయం శ్రీ కాశీ జ్ఞాన సింహాసనాదీశ్వర జగద్గురువులు డాక్టర్ చంద్రశేఖరశి వాచార్య మహాస్వామి వారి సాన్నిధ్యమున సాంఘిక ఇష్ట లింగార్చన, పాదపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గరికపాటి నరసింహారావు విశిష్ట అతిథులుగా హాజరై ప్రవచనం బోధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు మానవతా వాది అని అందరిని భక్తి మార్గంలో నడిపిన మహనీయుడని వారి అడుగుజాడలో వీరశైవ సమాజం చౌకి మఠం సమాజం వారు ఇలాంటి ఆధ్యాత్మికమైనటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషకరం అని సమాజం వారిని అభినందించారు. ప్రవచనంలో పాల్గొన్న గరికపాటి నరసింహారావుకి కాశి జగద్గురువులు బసవేశ్వరుడి జ్ఞాపకను అందజేసి మంగళ ఆశీస్సులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం చౌకి మఠం అధ్యక్షులు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం, గౌరవ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, మహిళా గౌరవ సభ్యులు, కార్యవర్గ సభ్యులు భక్త మహాశయులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో మొహర్రం సందడి

**భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపు**

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 17 (జనం సాక్షి)**

జిల్లాలోని వివిధ మండల, గ్రామాలలో బుధవారం మొహరం పండగ సందడి నెలకొంది. పీర్లచావిళ్లలో కొలువుదీర్చిన పీర్లకు హిందూ, ముస్లింలందరు ఐకమత్యంతో ఊరేగింపుగా బైలుదేరి వెళ్లారు. మొహర్రం వేడుకల సందర్భంగా గ్రామాల్లో విచిత్ర వేషా లతో అలరించారు. జిల్లాలోని కోహిర్, సదాశివపేట, కొండాపూర్, కంది, జోగిపేట, వట్పల్లి, మునిపల్లి, జహిరాబాద్, న్యాల్కల్, ఝరాసంగం, రాయికోడ్, సంగారెడ్డి, తదితర మండలలలో పీర్ల పండగ ఘనంగా నిర్వహించారు.



## పండుగ సాయన్నకు నివాళులర్పించిన ఎమ్మెల్యేలు

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

పండుగ సాయన్న జయంతి సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని పండుగసాయన విగ్రహానికి, తెలంగాణ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, మాజీ మంత్రి పి. చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, పెద్ద విజయ్ కుమార్, లక్ష్మణ్ యాదవ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యావంతుల వేదికకు ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ రాజీనామా

మక్తల్ జూలై 17 (జనంసాక్షి)



తెలంగాణ విద్యావంతుల వేదికకు ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ బుధవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా మహేష్ గాడు మాట్లాడుతూ తన వ్యక్తిగత కారణాలవల్ల విద్యావంతుల వేదికకు సమయం కేటాయించడం లేదని అందుకుగాను తాను మనస్ఫూర్తిగా రాజీనామా చేస్తున్నానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో విద్యావంతుల వేదిక ప్రధాన భూమిక పోషించిందని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తామన్నారు. ఏది ఏమైనప్పటికీ తనకు సహకరించిన వేదిక రాష్ట్ర సభ్యులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇకముందు తెలంగాణ విద్యావంతుల వేదికకు తనకు ఎలాంటి సంబంధం ఉండదని పేర్కొన్నారు.



## మహబూబ్ నగర్ జిల్లాలో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని పలు నియోజకవర్గ, మండల కేంద్రాలతో పాటు అనేక గ్రామాల్లో పేదల ఆశాజ్యోతి పండుగ సాయన్న జయంతి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా ముదిరాజ్ సోదరులు పండుగ సాయన్న జయంతి వేడుకలను ముందుండి జరిపించారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని పండుగ సాయన్న విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు . కోయిలకొండ మండలం కొత్లాబాద్ గ్రామ ముదిరాజ్ సంఘం, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ ముద్దుబిడ్డ తెలంగాణ రాబిన్ హుడ్ పండగ సాయన్న ముదిరాజ్ జయంతి సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# చరిత్ర మరిచిన వీరుడు..పండుగ సాయన్న

- భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు
- మక్తల్ ముదిరాజ్ భవనంలో ఘనంగా పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరిపిన ముదిరాజు ముద్దుబిడ్డలు

మక్తల్, జూలై 17 (జనంసాక్షి)

చరిత్ర మరిచిన వీరుడు, తెలంగాణ రాబిన్ హుడ్, బహుజన పక్షపాతి పండుగ సాయన్న జయంతి వేడుకలను బుధవారం మక్తల్ పట్టణంలోని ముదిరాజ్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ పెద్దలు పండుగ సాయన్న చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ... మహబూబ్ నగర్ జిల్లా నవాబ్ పేట మండలానికి చెందిన పండుగ సాయన్న... అణగారిన వర్గాల కోసం పోరాడారని తెలిపారు. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి, పేద ప్రజలకు సంపదను పంచి పెట్టాడని తెలిపారు. రజాకార్లు, దోపిడీ దారులను గడగడలాడించిన గొప్ప యోధుడు పండుగ సాయన్న అని కొనియాడారు. కుట్రలు, కుతంత్రాలు చేసి పండుగ సాయన్నను హతమారిస్తే... వేలాది గా ప్రజలు తరలివచ్చి దోపిడీదారులను సామూహికంగా హతమార్చారని తెలిపారు. ఇప్పటికీ పల్లెల్లో పండుగ సాయన్న వీరోచిత గాథలు పాటల రూపంలో సజీవంగా ఉన్నాయని అన్నారు. మక్తల్ పట్టణంలో అతి త్వరలో పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.



కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నేతలు బి.నర్సిములు, వాకిటి అంజయ్య ఆచారి, డాక్టర్ శ్రీరామ్, తిరుపతి నర్సిములు, వల్లంపల్లి లక్ష్మణ్, కావలి ఆంజనేయులు, కర్ని గోపి, నర్సింహ మూర్తి, శ్రీనివాస్, వాకిటి శ్యామ్, మామిళ్ల పృథ్వీరాజ్, వాకిటి హన్మంతు, లొడ్డ అంజి, వాకిటి అశోక్, వాకిటి రమేష్, శ్యాం సుందర్, ఆనంద్, కల్లూరి గోవర్దన్, వల్లంపల్లి మధు,వి. ప్రవీణ్, గురు, ఈసరి శ్రావణ్, రంకుల అంజి, ప్రవీణ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన వీరుడు పండుగ సాయన్న చరిత్రను రాష్ట్రవ్యాప్తంగా తెలిపిన బిఆర్ఎస్ ప్రభుత్వం

**జిల్లా కేంద్రంలో విగ్రహం ఏర్పాటు చేశాం**

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో బహుజన వీరుడు పండుగ సాయన్న చరిత్ర ను రాష్ట్ర వ్యాప్తంగా తెలియజేయడం జరిగిందని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం పండుగ సాయన్న జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సాయిన విగ్రహానికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పండుగ సాయన్న



చరిత్రను రాష్ట్ర వ్యప్తంగా తెలియజేయడంతో పాటు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయన వారసులను అన్ని విధాల ఆదుకున్నమన్నారు. బహుజన వీరుడు పండుగ సాయన్న ఆశయాలు కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. పండుగ సాయన్న ఒక్క ముదిరాజ్ సామజిక వర్గానికి పరిమితం కాలేదని, ఆనాటి బహుజనులలో ఉన్న పేదల కోసం పోరాటం చేసారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అనంతరం వీరన్నపేట్ లోని ఆయన సమాధి వద్ద ఆయనకి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, కౌన్సిలర్లు గణేష్, కట్ట రవికిషన్ రెడ్డి, సీనియర్ నాయకులు నవకాంత్, సుధాకర్, మల్లేష్, సత్యం, కిషన్ పవర్ తదితరులు పాల్గొన్నారు.

# పేట మెడికల్ కాలేజీకి అధ్యాపక పోస్టులు మంజూరు పట్ల హర్షం



పట్టణ అధ్యక్షుడు ఎండి. సలీం

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి కృషి వల్ల నారాయణపేట మెడికల్ కాలేజీకి రాష్ట్ర ప్రభుత్వం 109 అధ్యాపక పోస్టులు మంజూరు చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ ఎండి సలీం బుధవారం ఒక ప్రకటన లో హర్షం వ్యక్తం చేశారు.నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి గత రెండు రోజుల క్రితం పేట మెడికల్ కాలేజీకి పోస్టులు మంజూరు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్‌ను కోరడం జరిగిందన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నారాయణపేట వైద్య కళాశాలకు 25 ప్రొఫెసర్, 28 అసోసియేట్ ప్రొఫెసర్,56 సహాయక ప్రొఫెసర్,మొత్తం 109 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేస్తూ మంజూరు చేస్తూ జీ.వో జారీ చేసిందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు పేద ప్రజలకు మెరుగైన విద్య,వైద్యం అందించాలని గొప్ప ఆశయంతో ఎమ్మెల్యే పనిచేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం పర్ణిక రెడ్డి సారథ్యంలో రానున్న రోజుల్లో పేట నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింతగా అభివృద్ధి సాధించడం ఖాయమన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):



ఆషాఢ శుద్ధ తొలి ఏకాదశి నీ పురస్కరించుకుని ప్రజలు భక్తి శ్రద్ధలతో వేంకటేశ్వర ఆలయాలను దర్శించుకోవడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.ఉదయమే భక్తులు పుణ్యస్నానాలు చేసి జిల్లా కేంద్రంలోని అనంత పద్మనాభ స్వామి ఆలయం, లోకపల్లి బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయం, సత్యతీర్థ వేంకటేశ్వర ఆలయం, కోటకొండ పాండురంగ ఆలయాలను దర్శించుకుని ఉపవాస దీక్ష చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారికి అభిషేకం, అలంకరణ, ఫలహార నైవేద్యం సమర్పించి పూజించారు.

## తొలగించారు..నిలబెట్టారు

పెబ్బేరు జూలై 17 (జనం సాక్షి)

నిన్న అలా నేడు ఇలా అన్న చందంగా..మొక్కలను మాత్రమే నాటడం కాదు చెట్లను సైతం తొలగించి మళ్లీ చిగురిస్తున్నారు.. మంగళవారం పెబ్బేరు పురపాలక పరిధిలో వనపర్తి రోడ్డు సంస్కృతి పెట్రోల్ బంక్ వద్ద ఉండే పెద్ద జమ్మి చెట్టును తొలగించారు. గతంలో పెద్ద రావి చెట్టును తొలగించి మళ్లీ నాటడంతో అది చిగురించింది. వాటి ఆదర్శంతో హిందూ వాహిని ఆధ్వర్యంలో భారీ చెట్ల సైతం శ్రద్ధగా వేళ్ళ



సాయంతో తీయడం మళ్ళీ నాటడం వల్ల చెట్లు చిగురిస్తున్నాయి. అదే దిశలో జమ్మి చెట్టు వనపర్తి రోడ్డు ప్రధాన రహదారికి అడ్డంగా ఉండడంతో వాటిని తొలగించి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో మళ్లీ నాటారు . దసరా పండగ రోజు జమ్మి చెట్టుకు పూజించడం ఆనవాయితీ. సుదీర్ఘ కాలం పాటు శ్రీ వేణుగోపాల స్వామిని ఊరేగింపుగా జమ్మి చెట్టు వద్ద కు తీసుకొచ్చి పూజ అనంతరం జెమ్మి బంగారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం జరుగుతుంది. అయితే ఇప్పుడు జమ్మి చెట్టు వేణుగోపాలస్వామి గుడికి చేరడం పట్ల పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం కావడంతో చెట్టు కు గల కొమ్మలు ఆకులు వాడిపోకుండా చిగురుస్తూ కనిపించాయి. దైవ బలం తోడు ఉంటే వాటికి పునర్జన్మ ఉంటుందని భక్తుల విశ్వాసం.



# ఘనంగా ఏకలవ్య జయంతి

మక్తల్ జూలై 17 (జనంసాక్షి)

మక్తల్ పట్టణంలో ఎరుకలి సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని కర్ని రోడ్ లో నియోజవర్గ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్యుడి చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆ తర్వాత నేతలు మాట్లాడుతూ ఏకలవ్యుడి త్యాగనిరతి ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ మొగులప్ప, అధ్యక్షులు రుద్ర సముద్రం వెంకటయ్య, కర్ని వెంకటప్ప, డీసీఎం మొగులప్ప, నాగరాజు, లారెన్స్, మాగనూర్ మండలం అధ్యక్షులు భీమేష్, ఆశప్ప, కృష్ణ మండలం అధ్యక్షులు హనుమంతు, గోపాల్, వెంకటేష్, శరణప్ప తదితరులు పాల్గొన్నారు.



### సదాశివపేటలో ఘనంగా పీర్ల ఊరేగింపు

సదాశివపేట జూలై 17(జనం సాక్షి)

మతసామ్రాస్యానికి ప్రతికగా జరుపుకునే మొహరం పండుగ బుధవారం సదాశివపేట పట్టణంలో పీర్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు, ఊరేగింపులో భక్తులు కుడకలు, దట్టీలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



## మొహరం పండుగ వేడుకల్లో ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు

కొండాపూర్ జూలై 17 (జనం సాక్షి)

మండల పరిధిల లోని ఆయా గ్రామాలలో మొహరం పీర్ల పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు మాట్లాడుతూ హిందూ ముస్లింలు సమైక్యంగా కలిసి జరుపుకునే ది పీర్ల పండుగ మంచితనానికి మొహరం విశేషం అన్నారు. బుధవారం కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్, సైదాపూర్, అలియాబాద్ ,మారేపల్లి గంగారం మల్లేపల్లి, మల్కాపూర్, గ్రామాల్లో మొహరం పండుగను ఘనంగా జరుపుకున్నారు నిప్పుల గుండం తొక్కి దర్గాలకు పూజలు చేశారు. ముస్లింలు పీర్ల ప్రత్యేక పూజలు చేసి గ్రామాల్లో పీర్ల ఊరేగింపు నిర్వహించారు సైదాపూర్ లో జరిగినటువంటి మొహరం వేడుకల్లో నిర్వాహకుడు సత్యాద్ హాజీ పటేల్, మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, వంశీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జున్ పట్ల గ్రామంలో అంబరాన్నంటిన మొహర్రం వేడుకలు

**మొక్కులు చెల్లించుకున్న బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబాల మహేష్ గౌడ్**

చేర్యాల జూలై 17 (జనంసాక్షి) :

మొహర్రం వేడుకలను చేర్యాల మండలంతో పాటు ఉమ్మడి మద్దూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలను బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అర్జున్ పట్ల గ్రామంలో మొహర్రం వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించగా ఈ గ్రామానికి ఆనవాయితీగా చివరి రోజు కమలాయపల్లి, ఖానాపురం, బసిరెడ్డిపల్లి, మాసిరెడ్డి పల్లి, మైసంపల్లి, గ్రామాలకు సంబంధించిన పీరీలు,సవారీలు అర్జున్ పట్ల గ్రామానికి వస్తున్నాయి. భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనగా మొహర్రం వేడుకలు అంబరాన్నంటాయి. బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబాల మహేష్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అలానే మసీదులో ప్రత్యేకంగా అలంకరించిన పీర్లకు ఆయా గ్రామాల్లో కులమతాలకు అతీతంగా భక్తులు పాల్గొని పూలు, దట్టీలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. హిందువులు, ముస్లింలు కలిసికట్టుగా పీర్ల ఎదుట డప్పుల చప్పుడులతో ఆడిపాడిన అలయ్ బలయ్ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. తొమ్మిది రోజుల నుంచి పీర్లను నెలకొల్పి పీర్ల సవారీల ఊరేగింపు ముందు డప్పు వాయిద్యాల నడుమ ఊరేగిస్తూ యువకులు, మహిళలు ఆటా, పాటలతో అలరించారు. సాయంత్రం అగ్నిగుండ ప్రవేశం చేయించిన అనంతరం జలధి కార్యక్రమం చేపట్టారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. మండలంలోని అన్ని గ్రామాలల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సర్కిల్ సీఐ. ఎల్ శ్రీను ,చేర్యాల ఎస్ఐ దామోదర్, మద్దూర్ ఏ ఎస్ఐ జగదీష్ లు చర్యలు తీసుకున్నారు.



# వ్యాపారాలతోనే తూప్రాన్ మరింత అభివృద్ధి

తూప్రాన్ జూలై 17 (జనం సాక్షి,):

వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న తూప్రాన్ కు నిస్సి క్రియేషన్స్ డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ రావడం సంతోషించదగ్గ విషయమని మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తెలిపారు తూప్రాన్ లో నర్సాపూర్ చౌరస్తాలో నిస్సి క్రియేషన్స్ డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ దుకాణాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరుద్యోగ యువత ఆర్థిక స్తోమత గలవారు వ్యాపారంగంలోకి రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. యువత వ్యాపార రంగంలోనికి వస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్ని రకాల వ్యాపారాలు ఏర్పాటు చేయడంతో చుట్టుపక్కల గ్రామాల వారు ఇతర ప్రాంతాల వారు ఇక్కడికి వస్తారని తెలిపారు మార్కెట్లో పోటీ ప్రపంచాన్ని కనుగొనంగా వ్యాపారం నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా యజమాని సాయికిరణ్ మాట్లాడుతూ తమ వద్ద అన్ని రకాల ఫ్లెక్సీ ప్రింటింగ్‌లు పోస్టర్లు స్టిక్కర్లు లామినేషన్ సైన్ బోర్డులు పొలిటికల్ కంపెనింగ్ ఇండోర్ అవుట్డోర్ బ్రాండింగ్ వాహనాల బ్యానర్లు స్టిక్కర్లు పెద్ద ఫార్మాట్ ఫ్లెక్సీ ప్రింటింగ్ ఇతర అన్ని పర్కులు మార్కెట్ కన్నా తక్కువ ధరకు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు నారాయణగుప్త రవీందర్, శ్రీశైలం గౌడ్, పల్లెర్ల రవి, ఫాదర్ తిమోతి ప్రవీణ్ గౌతమ్, విశ్వరాజు, అనిల్ కుమార్, సత్యనారాయణ, దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.



# పదవరోజు ఘణంగా ముగిసిన పీర్ల పండగ

### వెల్లువిరిసిన మతసామరస్యం

మహమ్మదాబాద్ ,గండీడ్

జూలై 17 (జనంసాక్షి):

ఉమ్మడి గండీడ్ మండల పరిధిలోని పెద్దవార్వాల్, వెన్నచెడ్, ముకర్లబాద్, రుసుం పల్లి, నంచర్ల మహమ్మదాబాద్ ,గండీడ్, పగిడ్యాల ,పలు గ్రామాలలో మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పీర్లకు చక్కెర, గంధం, కొబ్బరకుడుకలు, దట్టీలు, పూల దండలు సమర్పించి ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు. తొమ్మిదవ రోజు సరియత్ భాగంగా డబ్బు దరువులకు అలయ్ ఆడారు. పెద్దవార్వాల్‌లో మంగళ వారం రాత్రి నుంచి బుధ వారం ఉదయం గం. 8-00ల వరకు గ్రామంలోని ప్రధాన వీధుల్లో పీర్లను ఊరేగించి, మసీదుకు చేర్చారు.బుధవారం రోజు సాయంత్రం పీర్లను ఊరేగింపుగా నాగుల చెరువుకి తీసుకెళ్లడంతో పీర్ల పండగ ముగిసినదని నిర్వాహకులు నబి శరీఫ్ తెలిపారు. గ్రామాల్లో కుల మతాలకు అనుగుణంగా చిన్న పెద్ద తారతమ్యం లెకుండా పీర్ల పండగను జరుపుకోవడంతో మతసామరస్యం వెల్లువిరిసింది.



## మొక్కలు నాటండి ప్రాణవాయువు పెంచండి: ఎస్ఐ నందికర్

వీపనగండ్ల, జూలై 17 (జనం సాక్షి)

వీపనగండ్ల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై నందికర్ తన సిబ్బందితో హరిత హారం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండల పరిధిలోని ప్రజలు పరిధిలోని ప్రజలు ప్రతి ఒక్కరు బాధ్యతతో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వలన వర్షాలు బాగా కురుస్తాయని అదేవిధంగా ప్రాణవాయువు పెరుగుతుందని దీని వలన ప్రాణాలు కాపాడుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రారెడ్డి, కానిస్టేబుల్ జగన్, హోంగార్డు ఆంజనేయులు మరియు సర్పం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు బుదేరాలో ఉచిత ఆరోగ్య శిభిరం

మునిపల్లి, జూలై 17(జనం సాక్షి):

మునిపల్లి మండలం బుదేరాలో గురువారం నాడు ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయనునట్టు నిర్వాహకులు చేరాల భాస్కర్, దేవేందర్ గౌడ్‌లు తెలిపారు. సంగారెడ్డిలోని మన హాస్పిటల్ వైద్యులచే రోగులను పరీక్షించడం జరుగుతుందన్నారు. ఈ శిభిరంలో బీపీ, షుగర్, ఇసిజి, కంటి పరీక్షలు చేస్తారన్నారు. వైద్యులు సాయికృష్ణ, వెంకటేష్, సభిత, ప్రత్యూష, శుభాష్‌లు పాల్గొంటారాన్నారు. గ్రామం పంచాయతీ ఆవరణలో ఉదయం 11 నుంచి 3 గంటల వరకు ఉంటుందని మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు.



## మొహరం వేడుకల్లో పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్

నాగల్గిద్ద జూలై 17 (జనం సాక్షి)
నారాయణఖేడ్ మండలం చాప్టా (కే) గ్రామంలో బుధవారం జరిగిన మొహరం వేడుకల్లో పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మౌలాలి, హస్సన్ హుసేన్, బీబీ ఫాతమా పీర్ల ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా ప్రతిఒక్కరు సోదరా భావంతో పండుగ వేడుకలు నిర్వహించుకోవాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం గ్రామ పెద్ద లు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



## ఊరురా మొహరం సందడి

చిన్నశంకరంపేట జూలై 17 (జనం సాక్షి)
త్యాగానికి ప్రతీక మొహర్రం చిన్న శంకరం పేట మండల వ్యాప్తంగా మెహర్రం వేడుకలు భక్తి శ్రద్దలతో బుధవారం జరుపుకున్నారు. పది రోజుల పాటు గ్రామంలోని ముస్లింలు పీర్లను మజీద్ లో నిలపెట్టి , రాత్రి, వేళలో ప్రజలు మొక్కులు తీర్చుకోవడానికి పీర్ల వద్ద బెల్లం, కొబ్బరి దీంతోపాటు దట్టీలు సమర్పించి అక్కడి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.ఇలా పది రోజుల పాటు గ్రామంలోని పీర్ల వద్ద మొక్కులు చెల్లించుకొని అసైదూల ఆటాఆడుతూ ఘనంగా నిర్వహించారు.



## పట్టణంలో ఘనంగా మొహరం పండగ

సదాశివపేట రూరల్ జూలై 17 (జనం సాక్షి)
సదాశివపేట పట్టణంలో బుధవారం నాడు మొహరం పండుగ సందర్భంగా పిట్లలకేరి లోని మసీదు నుండి ప్రారంభమై కోహీర్ గౌస్ మరియు గాంధీ చౌక్ మీదుగా పీర్లను ఊరేగింపుగా నిర్వహించారు. మొహరం పండుగ కులమతాల కతీతంగా హిందూ ముస్లింలు అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సదాశివపేట పట్టణ పీర్లు తొగరపల్లి పీర్లు ప్రతి సంవత్సరం సదాశివపేటలో ఊరేగింపు నిర్వహిస్తామని, ఈ జాతరలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని పీర్ల ఆశీర్వాదం తీసుకొని మొక్కులు చెల్లించుకుంటారన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక మొహరం

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)
మతసామరస్యానికి ప్రతీక మొహర్రం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ మరియు పాత పాలమూర్ (23వ వార్డు)లో మొహరం పండుగ సందర్భంగా పీర్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబ్ నగర్ పట్టణం లోనే కాక తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఈ పీర్ల పండుగ (మొహర్రం) ను ఎంతో



ఘనంగా జరుపుకొనే సంస్కృతి మన సొంతమని, కుల మతాలకు అతీతంగా పూర్వం నుంచి ఈ సంప్రదాయం కొనసాగుతోందని, మనం కూడా మన పూర్వీకుల బాటలోనే నడుస్తూ కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి పండుగలు, జాతరలు, ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కౌన్సిలర్ జలీల్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, పార్టీ నాయకులు ఫయాజ్ , ఎల్లంగారి భరత్ కుమార్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దేవాలయంలో ఘనంగా ఆషాడ ఏకాదశి పూజలు

మక్తల్ జూలై 17 (జనంసాక్షి)
ఆషాడ ఏకాదశి సందర్భంగా బుధవారం నల్లజానమ్మ దేవాలయంలో భవసార క్షత్రియ సమాజ్ మహిళా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భవసార క్షత్రియ సమాజ్ మహిళా కమిటీ అధ్యక్షురాలు రంజన మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలో ఆషాఢమాసంలో వచ్చే ఏకాదశి రోజు ఉపవాస దీక్ష నిర్వహించి సాయంత్రం ఐదు గంటలకు అమ్మ వారి దేవాలయంకు అందరు మహిళలు కలిసి చేరుకొని ఉపవాస దీక్ష విరమిస్తామని తెలిపారు. ఆషాడ మాసంలో వచ్చే ఏకాదశి మహారాష్ట్రలోని పాండురంగ స్వామిని ఎక్కువ భక్తులు కొలుస్తారని అలాగే తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉన్న వెంకటేశ్వర స్వామి కూడా ఎక్కువ కొలుస్తారు కాబట్టి ఏకాదశి చాలా మహిమ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భవసార క్షత్రియ సమాజ్ మహిళా కమిటీ వైస్ ప్రెసిడెంట్ మహేంద్ర కార్ విజయలక్ష్మి, సెక్రెటరీ లక్ష్మీ అనసూయ, జైల్ట్ సెక్రెటరీ నిమ్మర్ మాధురి, కోశాధికారి బోర్డు కే సరిత,



భలే విజయలక్ష్మి, కాలిత్కర్ అనిత, నీంకర్ సావిత్రి, మహిళా కమిటీ సభ్యురాలు బోడికే రేణుక భాయ్, బోడికే కృష్ణవేణి, తేల్కర్ మనీషా తదితరులు పాల్గొన్నారు.

# నేడు రైతు వేదికలలో రుణమాఫీ సంబరాలు



రాయికోడు జూలై 17 (జనం సాక్షి)
ఈనెల 18న ఆయా క్లస్టర్ లోని రైతు వేదికలలో రుణమాఫీ సంబరాలు నిర్వహించనున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాయవాది జి అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ ప్రభాకర్ లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేసే ప్రక్రియ ప్రారంభించింది అన్నారు. ఈనెల 18న రైతుల ఖాతాల్లో లక్షలోపు రుణాలు పొందిన రైతులందరికీ ఈ నిధులను జమ చేస్తుందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచన మేరకు ప్రతి ఒక్క రైతు తమ తమ క్లస్టర్ పరిధిలోని రైతు వేదికలలో నిర్వహించే సంబురాల కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.

## ముగిసిన మొహరం పండుగ

కోడేరు జూలై 17 (జనం సాక్షి)
మండలంలోని అన్ని గ్రామాలలో మొహరం పండుగ భక్తిశ్రద్ధలతో అలై బలైలతో ఆటపాటలతో ప్రజలు గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. రాజాపూర్ గ్రామం మరియు రేకులపల్లి గ్రామంలో ఈ మొహరం పండుగను ప్రత్యేకంగా జరుపుకునే అలవాటు గిరిజనులకు మొదటి పూర్వీకుల నుంచి వస్తున్న సాంప్రదాయంగా రేకులపల్లి గిరిజనులు మొహరం పండుగను కనుల పండుగ జరుపుకుంటారు. వాటిలో భాగంగా ఈ మొహరం పండుగను కూడా భక్తిశ్రద్ధలతో హిందూ ముస్లిం అనే తేడా లేకుండా ఎలాంటి తారతమ్యాలు లేకుండా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రేకులపల్లి తాండ మాజీ జెడ్పిటిసి కేతావత్ బస్సీరామ్ నాయక్, రాజేష్ నాయక్, సురేష్ నాయక్, సవారిలు ఎత్తుకున్న వారు పెద్దలు బకత్ కప్పు, గోప్య, చంద్రు, తదితరులు ఉన్నారు.





## శ్రీరుక్మిణిపాండురంగడికి తొలి ఏకాదశి పూజలు

రాయికోడు జూలై 17 (జనం సాక్షి)
మండల కేంద్రమైన రాయికోడ్ తో పాటు నగ్వార్, జాంబిగి కె తదితర గ్రామాలలో ఆషాఢమాసం తొలి ఏకాదశిని పురస్కరించుకుని బుధవారం అర్చకులు శ్రీరుక్మిణిపాండురంగడికి అభిషేకం,ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి మహా హారతిని ఇచ్చి, భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు.అనంతరం భక్తులు భగవంతుణ్ణి నామస్మరణతో భజన చేసుకుంటూ వెళ్లి ఊరిలో, ఊరి శివారులో ఉన్న దేవుళ్ళకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రంతా భజన కీర్తనలు నిర్వహిస్తూ జాగరణ చేశారు.